మన రాష్ట్రం మన పత్రిక
# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA
www.ntnews.com
/ntdailyonline
PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
బుధవారం
WEDNESDAY
29.11.2023

• గజ్వేల్.. జిగేల్




# మెరవాలి నా తెలంగాణ.. ..గెలవాలి నేటి రణాన!

## 24 ఏండ్లుగా తెలంగాణే శ్వాసగా బతుకుతున్న

## మళ్లీ మనదే గెలుపు.. మున్ముందు మరింత ప్రగతి

- రాష్ట్రాన్ని గెలిచి, దేశానికే ఆదర్శంగా నిలిపినం
- ఆహారశుద్ధి యూనిట్లలో వాటాదార్లు రైతులే
- నా ఆత్మగౌరవాన్ని పెంచిన గడ్డ గజ్వేల్
- నియోజకవర్గమంతా ఒకేసారి దళితబంధు
- కాల్చివేత, కూల్చివేతలే ఇందిరమ్మ రాజ్యం
- మతకల్లోలాలు, కర్ఫ్యూలు, రక్తపాతమే..
- ఆజంజాహి భూములు ఎవడమ్ముకున్నడు?
- గుడ్డిగా కాదు.. విచక్షణతో ఓటేయండి
- పొరపాటు చేస్తే తెలంగాణ మళ్లీ రక్తసిక్తం
- నవోదయ, మెడికల్ కాలేజీ ఒక్కటైనా ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా వేయొద్దు
- ప్రజాఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పిలుపు

> 24 ఏండ్లుగా తెలంగాణే ఆశగా, శ్వాసగా బతుకుతున్నాను. ఆ విషయం మీ అందరికీ తెలుసు. పేగులు తెగేదాక కొట్లాడి తెలంగాణ తెచ్చినం. అభివృద్ధి పథంలో ఆదర్శంగా నిలిపినం. నేడు తెలంగాణలో పంటల ఉత్పత్తి పెరిగింది. పంటల వైవిధ్యం కూడా పెరగాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు రావాలి. ప్రతి మండలంలో, ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు కావాలె. రైతులందరూ వాటాదారులు కావాలి. రైతుల బిడ్డలందరికీ అందులో ఉద్యోగాలు రావాలి. అటువంటి గొప్ప ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌గా తెలంగాణ ఎదగాలి. అవే నా కలలు. పేదరికాన్ని తగ్గించడంలో ఎంతో ముందున్నాం. అదే ఆశయంతో ముందుకు వెళ్దాం. అందుకు మీ ఆశీస్సులు ఉండాలి.
>
> -వరంగల్, గజ్వేల్ ప్రజాఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): 'మీ అందరికీ తెలుసు. 24 ఏండ్లుగా తెలంగాణే ఆశగా, శ్వాసగా బతుకుతున్నాను. పేగులు తెగేదాక కొట్లాడి తెలంగాణ తెచ్చినం. అభివృద్ధి పథంలో ఆదర్శంగా నిలిపినం. నేడు తెలంగాణలో పంటల ఉత్పత్తి పెరిగింది. పంటల వైవిధ్యం కూడా పెరగాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు రావాలి. ప్రతి మండలంలో, ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు కావాలి. రైతులందరూ వాటాదారులు కావాలి. రైతుల బిడ్డలందరికీ అందులో ఉద్యోగాలు రావాలి. అటువంటి గొప్ప ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌గా తెలంగాణ ఎదగాలి. అవే నా కలలు. పేదరికాన్ని తగ్గించడంలో ఎంతో ముందున్నాం. అదే ఆశయంతో ముందుకు వెళ్దాం. అందుకు మీ ఆశీస్సులు ఉండాలి' అని సీఎం కేసీఆర్ కోరారు. కాంగ్రెస్ వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటున్నదని, అదే జరిగితే పచ్చని తెలంగాణ మళ్లీ రక్తసిక్తమే అవుతుందని హెచ్చరించారు. గుడ్డిగా కాకుండా విచక్షణతో ఆలోచించి ఓటేయాలని పిలుపునిచ్చారు. వరంగల్‌లో, గజ్వేల్‌లో బీఆర్‌ఎస్ పార్టీ మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'రైతుల వైభవానికి, వెయ్యేండ్ల తెలంగాణ చరిత్రకు సాక్షిగా నిలిచిన వరంగల్ వీరభూమికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్న. తెలంగాణ ఉద్యమంలో అనేక కీలక ఘట్టాలకు వరంగల్ పట్టణమే వేదికగా నిలిచింది. అతి భారీ బహిరంగ సభ ఇక్కడే › 2వ పేజీలో




# 32 రోజులు.. 96 సభలు

## రాష్ట్రాన్ని చుట్టేసిన 70 ఏండ్ల యువకుడు కేసీఆర్

- ఒంటి చేత్తో ప్రచారాన్ని నడిపిన యోధుడు
- సగటున రోజుకు మూడు సభలకు హాజరు
- అన్ని ఎన్నికల సభల్లో సమ్మోహన ప్రసంగం
- ప్రజాచైతన్యాన్ని కూడగట్టిన బహుముఖత్వం
- తన రికార్డునే తిరగరాసిన బీఆర్‌ఎస్ అధినేత › IV

• కోటి మందితో మమేకం

96 ప్రజాఆశీర్వాద సభల్లో పాల్గొన్న సీఎం కేసీఆర్.. దాదాపు కోటి మందికి పైగా ప్రజలతో మమేకమయ్యారు. ముఖాముఖి మాట్లాడారు. ఒకదానికి మించి మరొకటి అన్నట్టుగా కేసీఆర్ సభలకు జనం పోటెత్తారు. శ్రేణులను నడిపిస్తూనే తన ప్రసంగాలతో ప్రజలను ఆలోచింపజేశారు.

## కృష్ణార్జునుల ప్రభంజనయాత్ర

- అధినేత కేసీఆర్‌కు కుడిఎడమల సైన్యం
- ప్రజలతో మమేకమై ప్రచార హోరు
- గులాబీ దండును నడిపించిన ధీరులు
- 70 రోడ్‌షోలు, 30 సభలతో కేటీఆర్
- 60 నియోజకవర్గాల్లో హరీశ్ ప్రచారం › IV
- ఎన్నికల ప్రచారంలో అలుపెరగని కవిత

ఒకరు ఆరడుగుల బుల్లెట్టు.. మరొకరు ఏకే47! ఇద్దరూ కలిస్తే బీఆర్‌ఎస్ డబుల్ బ్యారెల్ గన్. రెండు నెలలుగా మంత్రులు హరీశ్, కేటీఆర్.. తమదైన దూకుడును ప్రదర్శించారు. సభలు, రోడ్‌షోలతో ఎన్నికల ప్రచారాన్ని వేరే లెవల్‌కు తీసుకెళ్లారు.

## ముగిసిన ప్రచారం

# రేపే పోలింగ్

- రాష్ట్రమంతా అమల్లోకి వచ్చిన 144 సెక్షన్
- స్థానికేతరులు నియోజకవర్గాలు ఖాళీ చేయాలి
- ఓటు వేయాలంటే గుర్తింపు కార్డు ఉండాల్సిందే
- ఓటరు స్లిప్పులను గుర్తింపు కార్డుగా పరిగణించం
- 12 రకాల కార్డుల్లో ఏదో ఒకటి తెచ్చుకోవాల్సిందే
- పోలింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు అనుమతించం
- పోలింగ్ సామగ్రి వాహనాలను ఎక్కడా ఆపొద్దు
- 27,094 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ › 12
- మీడియాతో ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్

## రేపు రాష్ట్రవ్యాప్తంగా సెలవు

నేడు, రేపు విద్యాసంస్థలకు హాలిడే › 12

> ఓటరు స్లిప్పులను గుర్తింపు కార్డుగా పరిగణనలోకి తీసుకోం. ఓటరు కార్డు లేదా ఇతర 12 రకాల కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకొనిరావాలి. రాజకీయ పార్టీలు ఇచ్చే ఓటరు స్లిప్పుపై అభ్యర్థి పేరు, గుర్తు, పార్టీ పేరు ఉండకూడదు. తెల్లకాగితంపై ముద్రించిన వాటిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతిస్తాం.
>
> -సీఈవో వికాస్‌రాజ్



| మొత్తం పోలింగ్ కేంద్రాలు | వెబ్ క్యాస్టింగ్ కేంద్రాలు | సమస్యాత్మక కేంద్రాలు |
|---|---|---|
| 35,655 | 27,094 | 12,000 |

| | |
|---|---|
| హోం ఓటింగ్‌లో ఓటుహక్కు వినియోగించుకున్న వారు | 27,178 |
| అత్యవసర సేవల సిబ్బంది | 1,720 |
| 80 ఏండ్లు పైబడినవారు | 15,999 |
| దివ్యాంగులు | 9,459 |
| ఓటుహక్కు వినియోగించుకున్న ఎన్నికల సిబ్బంది | 1.48 లక్షలు |

**ఓటుహక్కును డౌన్‌లోడ్ చేసుకున్న సర్వీసు ఓటర్లు 10,191**

# వడ్లరాసులపై వెంకన్న శయనించినట్టు!

- ఏడుకొండలే కాదు.. ధాన్యపుగుట్టలు దాటితేనే దర్శనం
- నాడు కరువు పాలమూరు... నేడు కామధేనువు
- అప్పట్లో ఆకలికేకలు... ఇప్పుడు ఎటుచూసినా వడ్లు
- ఊరూరా వలసలు రివర్స్.. మా బతుకులు బిందాస్
- అన్నీ ఇచ్చిన కేసీఆర్‌ను ఎట్ల వదులుకుంటం?

పాలమూరు సకలజనుల మనోగతం ఇది

మహబూబ్‌నగర్ జిల్లా మన్యంకొండ వేంకటేశ్వరస్వామి తెలంగాణలోనే సుప్రసిద్ధ ఆలయం. పేదల తిరుపతిగా ప్రసిద్ధి. మహబూబ్‌నగర్-రాయచూర్ మార్గంలో మన్యంకొండ ఆలయ ముఖద్వారం ఉంటుంది. ఆ ద్వారం గుండా ఘాట్‌రోడ్‌లో ఏడు కొండలు ఎక్కితే కానీ స్వామి వారి దర్శన భాగ్యం కలుగదు. ప్రస్తుతం భక్తులు ఆ స్వామివారిని దర్శించుకోవాలంటే కొండలను మాత్రమే కాదు.. దారిపొడవునా వరి కుప్పలు, వడ్ల రాసులను దాటుకుంటూ వెళ్లాలి. ఒక్కమాటలో చెప్పాలంటే ఆ ఎంకన్న స్వామి ఇక్కడ ఏడు కొండలపై శయనించారా? లేక వడ్లరాసులపై శయనిస్తున్నారా? అనిపిస్తుందంటే అతిశయోక్తి కాదు.

• మన్యంకొండలో ఏడజూసినా ధాన్యపుకుప్పలే



(మన్యంకొండ నుంచి వెల్జాల చంద్రశేఖర్-స్పెషల్ టాస్క్ బ్యూరో)

మహబూబ్‌నగర్ జిల్లా (నమస్తే తెలంగాణ): ఒకనాడు పాలమూరు జిల్లా కరువు కాటకాలకు నిలయం. బుక్కెడు బువ్వ, గుక్కెడు నీళ్ల కోసం అలమటించిన నేల. ఆకలి చావులకు, అంబలి కేంద్రాలకు నెలవు. బతుకుదెరువు భారమై తట్టా,బుట్టా నెత్తిన బెట్టుకొని పిల్లా, జెల్లలను వెంటబెట్టుకొని జిల్లా దాటి, రాష్ట్రం ఎల్లలు దాటి వలసలు వెళ్లడం సర్వసాధారణం. తెలంగాణ రాష్ట్రం వస్తే ఏమొస్తదని ఉద్యమ సమయంలో ప్రశ్నించిన వారు ఒకసారి మారిన పాలమూరు జిల్లా రూపురేఖలను చూపిస్తే చాలు.. అదే సమాధానం. తెలంగాణ › 4వ పేజీలో

• కేసీఆర్ రాక మునుపు నీళ్లెక్కడియి? వడ్లెక్కడియి?

> కేసీఆర్ రాక మునుపు నీళ్లెక్కడియి?.. వడ్లెక్కడియి?.. కేసీఆర్ వొచ్చినంకనే తెలంగాణలో పసిడి పంటలు పండుతున్నయి. కరువుల పాలమూరు కామధేనువు అయ్యింది. ఇట్లా మా బతుకులు బాగుచేసినోళ్లను, అన్నీ ఇచ్చేటోళ్లను ఎందుకు వదులుకుంటం?
>
> - కృష్ణయ్య, రైతు



# కామారెడ్డిలో గొడవలకు కాంగ్రెస్ కుట్ర!



కొడంగల్ నేతలు, కామారెడ్డిని వదిలి వెళ్లాలని చెప్పేందుకు వచ్చిన పోలీసులను దబాయిస్తున్న కొండల్‌రెడ్డి

## భారీగా మోహరించిన కన్నడ ముఠా

- చుట్టుముట్టిన కొడంగల్ బృందాలు
- కామారెడ్డిని వదలని రేవంత్ తమ్ముడు
- ఎలక్షన్ ఏజెంట్ల పేరుతో కొండల్ తిష్ట

60 లక్షలు పట్టుబడినట్టు సమాచారం

నిజామాబాద్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కామారెడ్డి నియోజకవర్గంలో ప్రజా బలాన్ని పొందలేకపోయిన పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తనదైన మార్కుతో గొడవలు సృష్టించేందుకు సిద్ధమయ్యాడు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం మంగళవారం సాయంత్రం 5 గంటలకే ప్రచార పర్వం ముగిసింది. ఐదు తర్వాత స్థానికేతరులు నియోజకవర్గాన్ని వదిలి వెళ్లాలి. కానీ రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి మాత్రం ఎలక్షన్ ఏజెంట్ ధ్రువీకరణ పత్రం ఉందంటూ ఇక్కడే తిష్ట వేసుకుని ఉండటం › 8వ పేజీలో

## రూ.2.79 కోట్ల నగదు పట్టివేత

- రాష్ట్రవ్యాప్తంగా సోదాలు › IV

హైదరాబాద్‌లో ఒక్కరోజే 1.63 కోట్లు, మంచిర్యాలలో 55 లక్షలు నగదు స్వాధీనం

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb FRESH CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 68 per dozen | 86 | 157 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 108 | 178 |

Conditions Apply.
Issued in the interest of consumers